విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 04, జూలై 2024

అట్లా శ్రీదేవి హత్య కేసులో ఆరుగురు నిందితులు అరెస్టు

విశాలాంధ్ర-ఆళ్లగడ్డ: పట్టణంలోని పాతూరు వీధిలో జూన్ 25న అట్ల శ్రీదేవి (54) హత్య కేసులో బుధవారం ఆరుగురు నిందితులను ఆళ్లగడ్డ డీఎస్పీ షేక్ షర్ఫుద్దీన్ తెలిపారు. బుధవారం పట్టణ పోలీస్ స్టేషన్లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ కేసులో అట్ల వేణుగోపాల్ రెడ్డి, ఆయన భార్య శిరీష, దూదేకుల రాకేష్, దేవేంద్ర కుమార్, శేఖర్ సింగ్, మేకల నరేష్ అనే వ్యక్తులను బుధవారం సాయంత్రం రామలక్ష్మీ కొట్టాల ఊరి బయట అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 6 సెల్ ఫోన్లు, రెండు బైకులు, హత్యకు ఉపయోగించిన ఆయుధాలను కూడా స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ తెలిపారు.

ఆస్తి తగాదాలే హత్యకు కారణం : ఈ హత్యకు కేవలం ఆస్తి తగాదాలే కారణమని ఇందులో ఎలాంటి రాజకీయ కోణం లేదని ఆళ్లగడ్డ డీఎస్పీ షేక్ షర్ఫుద్దీన్ స్పష్టం చేశారు. మృతి చెందిన అట్లా శ్రీదేవి, ఆమె భర్త అట్ల విజయభాస్కర్ రెడ్డి ఈ హత్యకు పాల్పడిన ఆయన సోదరుడు వేణుగోపాల్ రెడ్డి కుటుంబానికి నడుమ గత 20 సంవత్సరాలుగా పొలం విషయంలో గొడవలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ విషయంలో పలుమార్లు ఇరువర్గాలు కేసులు కూడా పెట్టుకోవడం జరిగిందన్నారు. 1996 సంవత్సరంలో ఏవీ సుబ్బారెడ్డి ఈ విషయంలో పంచాయతీ చేయడం జరిగిందన్నారు. హతురాలు శ్రీదేవి ఇటీవల రాజకీయాలలో చురుకుగా ఉండడంతో పొలాన్ని తమకు పంచి ఇవ్వదనే కోపంతో ఈ హత్యకు కుట్ర చేశారన్నారు. ఈనెల 25న అట్లా శ్రీదేవి భర్త విజయ భాస్కర్ రెడ్డికి నంద్యాలలో డయాలసిస్ చేయించి తిరిగి ఆళ్లగడ్డ కు వచ్చినప్పుడు వారి కళ్ళల్లో కారం చల్లి దాడి జరిపి హత్య ప్రయత్నం చేయడంతో హతురాలు శ్రీదేవి తీవ్రంగా గాయపడి మరణించడం జరిగిందన్నారు. శ్రీదేవి భర్త హైదరాబాద్‌లోని ఒక ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారన్నారు. ఈ కేసులో మొత్తం 11 మంది వ్యక్తులపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగిందని, కాగా ఈ హత్యలో స్వయంగా పాల్గొన్నది కేవలం 6 మంది మాత్రమేనని డీఎస్పీ షేక్ షర్ఫుద్దీన్ వివరించారు. ఈ సమావేశంలో సిఐ రమేష్ బాబు, పట్టణ ఎస్సై వెంకట రెడ్డి ఉన్నారు.

దేశ వ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-డోన్ : వామపక్ష విద్యార్థి సంఘాల జాతీయ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా విద్యాసంస్థల జయప్రదం చేయాలని డోన్ పట్టణంలోని కూడా విద్యార్థి, యువజన సంఘాల ఏఐ ఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో బందు నిర్వహించాలని కోరారు. బుధవారం వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్, జిల్లా అధ్యక్షులు సూర్య ప్రతాప్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు పవన్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి రంగస్వామి వారు మాట్లాడుతూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) జాతీయస్థాయి పరీక్షలను నిర్వహించడంలో విఫలమైందన్నారు. తీవ్రమైన అవకతవకలు, వ్యత్యాశాలతో, బాధ్యతారాహిత్యంతో పరీక్షలు నిర్వహించారన్నారు. నీట్ పరీక్షా లీకేజ్ తెరవెనుక కుంభకోణం, నీట్ పిజి పరీక్షను 12గం॥ మందు వాయిదా వేయడం, యూజీసీ నెట్ పరీక్ష రద్దు చేయడం వంటివి విద్యార్థుల్లో తీవ్ర ఆందోళన కలిగించిందన్నారు. నీట్ స్కామ్ సమగ్ర దర్యాప్తు నిర్వహిచంచి దోషులను కఠినంగా శిక్షించాలని దేశ వ్యాప్తంగా విద్యార్థి సంఘాలు, విద్యార్థులు ఆందోళన చేస్తున్నారు. ఈ బందుకు అందరూ సహకరించి విజయంతరం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మనోజ్, శశిధర్ రెడ్డి, ఉరుకుందు తదితరులు పాల్గొన్నారు.

ఇరువురు మంత్రులు బేటీ..

విశాలాంధ్ర - నంద్యాల : రాష్ట్ర సచివాలయం అమరావతిలో రాష్ట్ర న్యాయ శాఖ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ పేషియోలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్మెంట్ మంత్రి పొంగూరు నారాయణ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండీ ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల మున్సిపాలిటీ ఏవిధంగా అభివృద్ధి చేయాలో చర్చించడం జరిగిందన్నారు. గత వైసీపీ పాలనలో మున్సిపాలిటీని అస్తవ్యస్తం చేశారని, ఒక్క పని చేయకుండా మున్సిపల్ నిధులన్నీ స్వాహా చేశారని, అభివృద్ధి నిల్ పబ్లిసిటీ ఫుల్ అనే విధంగా గత ప్రభుత్వ నాయకులు అవలంబించారన్నారు. టీడీపీ ప్రభుత్వంలో అలాంటివి ఏమీ ఉండవని, కేవలం అభివృద్ధిపైనే తమ దృష్టి ఉంటుందని, నంద్యాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే నెంబర్ వన్‌గా తీర్చిదిద్దే బాధ్యత తనదని ఫరూక్ తెలిపారు. అనంతరం మంత్రి నారాయణ మాట్లా డుతూ నంద్యాల అభివృద్ధికి కావలసిన నిధులు కచ్చితంగా కేటాయి స్తామని, నంద్యాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.

జిల్లా సగర సంఘం సభ్యుల ఎన్నిక

విశాలాంధ్ర - నంద్యాల : స్థానిక జంబులా పరమేశ్వరి దేవస్థానం నందు ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సగర సంఘం ఎంపిక కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లోని కమిటీ సభ్యులు, కుల పెద్దల అధ్యక్షతన జిల్లా అధ్యక్షుడిగా ఉప్పరి సురేష్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా సాగర్, ట్రెజరర్‌గా శ్రీనివాసులు, గౌరవాధ్యక్షులుగా తుడిచర్ల గ్రామ సర్పంచ్ జి.బాల మద్దిలేటి, గౌరవ సలహాదారునిగా ఉప్పరి ఎరుకలయ్యలను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా సభ్యులను ఎన్నుకోవడం సంతోషంగా ఉందని సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో ఉడుములపాడు గ్రామ సర్పంచ్ ఉప్పరి రాధా, ఎల్ఐసీ వెంకటస్వామి, టీచర్ సుబ్బారాయుడు, సుబ్బారావు, వెంకటకృష్ణ, కాశయ్య, బాలాజీ, గణేష్, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

సమలయ పాటించకపోతే చర్యలు తప్పవు

విశాలాంధ్ర - చాగలమర్రి: సచివాలయ సిబ్బంది సమయ పాలన పాటించ కుంటే చర్యలు తప్పవని చాగల మర్రి మేజర్ గ్రామ పంచాయతీ కార్య నిర్వహణ అధికారి ప్రకాశం హెచ్చరించారు. బుధవారం చాగలమర్రి పట్టణంలోని 1, 5వ సచివాలయాలను అకస్మికంగా తనిఖీ చేసి వివిధ రికార్డులను పరిశీలించారు. సచివాలయ పరిధిలో అందించే వివిధ సర్వీసులను గురించి అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారం కోసం వచ్చే వారితో మర్యాద పూర్వకంగా వ్యవ హరించాలని సిబ్బందికి సూచించారు.

టీడీపీ మండల అధ్యక్షుని కలిసిన ఉప సర్పంచ్

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండల కేంద్రంలోని టీడీపీ కార్యాలయం నందు మండల టీడీపీ అధ్యక్షులు మూలే రామేశ్వర రెడ్డిని బుధవారం పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు కలిశారు. కొలిమిగుండ్ల ఉప సర్పంచ్ పెద్ద నాగయ్య ఆధ్వర్యంలో చెన్నయ్య, నాగేశ్వరరావు, నాగకుల్లాయి, సూరి, శ్రీనివాసులు, రమణ, కుమార్, చెన్నకేశవ తదితరులు టీడీపీ మండల అధ్యక్షుని పూలమాలలు వేసి శాలువతో సన్మానించారు. సాధారణ ఎన్నికల్లో మండల కేంద్రంతో పాటు మండలం నుండి టీడీపీ మెజార్టీ సాధించి మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి గెలుపులో కీలకపాత్ర మూలే పోషించారని తెలిపారు.

రైల్వే ఫుట్ బోర్డ్‌పై ప్రయాణిస్తూ ఇద్దరి మృత్యువాత

విశాలాంధ్ర - నంద్యాల : రైల్వే ఫుట్ బోర్డ్‌పై నిర్లక్ష్యంగా ప్రయాణిస్తూ మృత్యువాత పడ్డారు ఇద్దరు వ్యక్తులు. పట్టణం శివారులోని మూల సాగరం రైల్వే గేట్ సమీపంలో ఇద్దరు వ్యక్తులు రైలు నుండి జారిపడి మృతి చెందారు. వీరు స్థానికేతరులుగా భావిస్తున్నారు రైల్వే పోలీసులు. వీరి వద్ద ఎలాంటి గుర్తింపు ఆనవాళ్ల లభ్యం కాలేదు వీరు ఫుట్ బోర్డుపై ప్రయాణిస్తూ పడిపోయినట్లు సంఘటన బట్టి తెలుస్తుందని, మృతులను గుర్తించడానికి ప్రయత్నిస్తున్నామని పోలీసులు తెలిపారు.

అసంపూర్తిగా మినీ వంతెన నిర్మాణ పనులు

- ఇబ్బందుల్లో విద్యార్థులు
- లోపించిన పారిశుధ్యం

విశాలాంధ్ర - రుద్రవరం : మండలంలోని డి.కొట్టాల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు బడికి వెళ్లాలంటే అవస్థలు ఇబ్బందులు పడుతున్న సంఘటన చోటుచేసుకుంది. నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు అదనపు గదులను, అంగన్‌వాడీ నూతన భవనాన్ని నిర్మించి, పాఠశాల చుట్టూ ప్రహరీ గోడను నిర్మించి పాఠశాలకు ప్రత్యేకంగా వెళ్లేందుకు నూతనంగా మినీ వంతెనను ఏర్పాటు చేయాలనేది ప్రభుత్వ లక్ష్యం. ఇందుకు విరుద్ధంగా అధికారుల నిర్లక్ష్యంతో పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం కేవలం బేస్ మెంట్‌కే పరిమితం కాక, పాఠశాలకు ప్రత్యేకంగా వెళ్లేందుకు మినీ వంతెన నిర్మాణానికి గాను కేవలం పైపులను వేసి మధ్యలోనే నిర్మాణ పనులను వదిలేశారు. పాఠశాల ఆవరణంలో మురికినీరు చేరి మురికి కుంటల మారడంతో విద్యార్థులు బడికి వెళ్లేందుకు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి నిలిచిపోయిన మినీ వంతెన నిర్మాణ పనులను పూర్తిచేసి, పాఠశాల ఆవరణంలో నిలిచిన మురికిని తొలగించి విద్యార్థులు పాఠశాలకు వెళ్లేందుకు ఇబ్బందులు లేకుండా చూడాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

ఆస్తిని అమ్మి తిరగబడుతున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి



విశాలాంధ్ర-పెద్దకడబూరు : ఆస్తిని అమ్మి డబ్బులు తీసుకొని మళ్లీ తన ఆస్తి తనకే కావాలని తప్పుడు కేసులు పెడుతూ తిరగబడుతున్న ఉప్పర శివన్న, ఉప్పర ఈరన్నలపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని పెద్దకడబూరు గ్రామానికి చెందిన ఉప్పర రామలింగప్ప, ఆయన కుమారులు లక్ష్మీకాంత్, భాస్కర్ డిమాండ్ చేశారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ పెద్దకడబూరులో ఉప్పర పెద్ద ఉరుకుందప్పకు 4.33 ఎకరాల వ్యవసాయ భూమి ఉందన్నారు. ఆ భూమిని అతనికి ముగ్గురు కుమారులకు 1.44 ఎకరాలను సమానంగా వాటాలను పంచాడని గుర్తు చేశారు. శివన్న తన వాటాకు వచ్చిన 1.44 ఎకరాలను అప్పులు ఉన్నందున యమునప్పకు 42 సెంట్లను ఏ డాక్యుమెంట్ లేకుండానే అమ్ముకోవడం జరిగిందని తెలిపారు. మిగిలిన ఎకరా రెండు సెంట్లు భూమిని ఉప్పర రామలింగప్ప భార్య లక్ష్మీదేవికి 2004 సంవత్సరంలో అమ్మడం జరిగిందన్నారు. ఉప్పర శివన్నకు ఎలాంటి భూమి లేదన్నారు. 18 సంవత్సరాల తర్వాత ఉప్పర శివన్న కుమారుడు ఉప్పర ఈరన్న దురుద్దేశంతో తన తండ్రి అమ్ముకున్న భూమిని మళ్లీ మాకు కావాలని దొంగ డాక్యుమెంట్లు సృష్టించి కోర్టుకు వెళ్లడం తప్పుడు కేసులు పెట్టడం జరిగిందని తెలిపారు. ఇప్పటికైనా ఉప్పర ఈరన్న వాస్తవాలు తెలుసుకుని తప్పుడు కేసులు విరమించుకోవాలని, ఉప్పర రామలింగప్ప ఆయన కుమారులు సాగు చేసుకుంటున్న భూమికి ఎలాంటి అవాంతరాలు కలిగించకూడదని వారు డిమాండ్ చేశారు.

భూబకాసురుల పెద్దలపై చర్యలు తీసుకోండి

- అక్రమ పట్టాలిచ్చిన నాటి తహశీల్దార్‌పై ధ్వజమెత్తిన నేతలు

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల: ప్రభుత్వ భూములను యదేచ్ఛగా ఆక్రమించుకొని అక్రమ పట్టాలు పొందిన భూ బకాసురులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని టీడీపీ నేత మండల వాల్మీకి సంఘం గౌరవ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ సీతారామయ్య ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం మండల కేంద్రం లోని లలిత సుందరేశ్వర దేవాలయం నందు జనసేన నాయకులు పెద్దయ్య తదితరులతో కలిసి ఆయన విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొందరు పెద్దలు బినామీ పేర్లతో వందల ఎకరాల ప్రభుత్వ భూము లను ఆక్రమించుకుని అక్రమ పట్టాలు పొందారన్నారు. కొలిమిగుండ్ల, ఇటిక్యాల, కనకా ద్రిపల్లి, పెట్నికోట, మీర్జాపురం, కలవటాల తదితర గ్రామాల పరిధిలోని కొండలు గుట్టలు చెట్లతో కూడిన ప్రభుత్వ భూములను వైసీపీకి చెందిన కొందరు నేతలు ఆక్రమించుకొని బినామీ పేర్లతో ఆన్లైన్ చేయించుకుని పట్టాలు పొందారున్నారు. ఆరు సంవత్సరాల కిందట కొలిమిగుండ్ల తహశీల్దారుగా ఉండి పదవి విరమణ పొందిన నాటి అధికారి ఇష్టానుసారంగా వ్యవహరించి వైసీపీ నేతలకు భూములను కట్టబెట్టారని ఆరోపించారు. కొలిమి గుండ్ల, ఇటిక్యాల, పెట్నికోట తదితర గ్రామాల పరిధిలో విలువైన ప్రభుత్వ భూములను బినామీ పేర్లతో పెద్దలకు ఆన్లైన్ చేయించి పట్టాలిచ్చారన్నారు. ఉన్నత అధికారులు స్పందించి అక్రమ పట్టాలి ఇచ్చిన నాటి అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బినామీ పేర్లతో పెద్దల చేతుల్లో ఉన్న ప్రభుత్వ భూములను పేదలకు పంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. భూ అక్రమాలపై త్వరలోనే జిల్లా కలెక్టర్‌ని కలిసి వినతిపత్రం ఇస్తామని తెలిపారు. సమావేశంలో రామ్మోహన్ రెడ్డి, టీఆర్ మూర్తి, చంద్రశేఖర్, రమణ, రామయ్య, ప్రతాప్, రాజు, దాసరి శ్రీను పాల్గొన్నారు.

దేశ వ్యాప్తంగా నేడు జరిగే విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయండి

విశాలాంధ్ర - కోవెలకుంట్ల: నీట్ పరీక్షను కేంద్ర ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని నీట్ పేపర్ లీకులకు కారణమైన ఎన్టిఏ సంస్థలు రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు మాబు హుస్సేన్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నీట్ పరీక్షను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయాలన్నారు. రాష్ట్రంలో ఉన్న యూనివర్సిటీల అభివృద్ధికి నిధులు కేటాయించాలని యూనివర్సిటీలలో టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులు రద్దు చేయాలన్నారు. ఆయనతో ఎస్.షాషావలి, బి.ప్రవీణ్, బి.గణేష్, పి.పెద్ద ఓబులేష్, జి.లోహిత్ కిల్, ఎస్.దస్తగిరి బాష, డి.హతి, పి.ఉషన్ బాష, కె.రహీం పాల్గొన్నారు.

విశాలాంధ్ర - బనగానపల్లె : నేడు జరిగే వ్యాప్తంగా విద్యా సంస్థల బంద్ జయప్రదం చేయాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ నాయకులు పోస్టర్ విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు ప్రతాప్ కార్యదర్శి, ధనుంజయుడు, జిల్లా సహాయ కార్యదర్శి ఎర్రి స్వామి ఏఐఎస్ఎఫ్ నాయకులు కిరణ్ సాయి బాలు, కిరణ్, రఫీ, బన్నీ హరి బాలకృష్ణ పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ కార్యకర్తను పరామర్శించిన మాండ్ర

విశాలాంధ్ర - నంది కొట్కూరు: నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు టీడీపీ నాయకులు, 82వ బూత్ ఇంచార్జ్ కళాకర్ ఆరోగ్యరీత్యా హాస్పిటల్‌లో ఆపరేషన్ చేయించుకొని ఇంట్లో ఉన్నారని తెలుసుకున్న నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇన్చార్జ్ మాండ్ర శివానందరెడ్డి బుధవారం ఏబీఎమ్ పాలెం లోని ఆయన స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన కళాకర్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని అధైర్య పడవద్దు అని ఎటువంటి అవసరం ఉన్న తనకు తెలియజేయాలని అన్ని విధాలుగా తోడుంటామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కళాకర్ మాట్లాడుతూ ఆరోగ్యం గురించి తెలుసుకోవడానికి వచ్చి తనను, తన కుటుంబ సభ్యులను పరామర్శించినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని కళాకర్ అన్నారు. ఊపిరి ఉన్నంతవరకు రాజకీయ గురువు అయిన మాండ్ర శివానందరెడ్డి వెంటే ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు మాండ్ర సురేంద్ర నాథ్ రెడ్డి, పట్టణ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దళితులపై దాడి చేసిన నిందితులను అరెస్టు చేయాలి

విశాలాంధ్ర-గోనెగండ్ల: వెల్దుర్తి మండలంలోని రత్నపల్లి గ్రామంలో నిరుపేద దళితులైన గురిగింజ అనుమక్క, రామాంజనేయులు, పెద్ద రాముడులను అదే గ్రామానికి చెందిన అధిపత్య వర్గాలు బోయిన ఆనందు, భూపాల్, నరేంద్ర, శేఖర్, రామలింగ, లోకేష్, సోమేష్ తదితరులు కులం పేరుతో దూషిస్తూ విచక్షణారహితంగా దాడి చేయడంతో గురిగింజ హనుమక్కకు తీవ్ర గాయాలై కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందిందని, ఘటన జరిగి 14 రోజులైనా ఇంతవరకు దాడి చేసిన వారిపై వెల్దుర్తి ఎస్సై కేసు నమోదు చేయలేదని వారు విమర్శించారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి రత్నపల్లి గ్రామంలో దళితులపై దాడి చేసిన వారిపై వెంటనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి, బాధితులకు న్యాయం చేయాలని గోనెగండ్ల మండల తహసిల్దార్ పార్వతికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల నాయకులు మునేప్ప, హనుమన్న, అహ్మద్, రాముడు, రంగన్న పాల్గొన్నారు.

రైతులకు బిల్లులు తప్పనిసరిగా ఇవ్వాలి

విశాలాంధ్ర-కోవెలకుంట్ల: పట్టణంలో బుధవారం మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఎరువుల విత్తనాల పురుగుమందుల డీలర్లకు వ్యవసాయ సహాయ సంచాలకులు సుధాకర్ వ్యవసాయ అధికారి నిరంజన్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ అధికారి నిరంజన్ మాట్లాడుతూ రైతులకు అదీకృతమైన నాణ్యమైన ఉత్పత్తులను మాత్రమే అమ్మవలెనని, రైతులకు తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలని ఆయన అన్నారు. ఎరువులు, పురుగుమందులు అధిక ధరలకు అమ్మినచో చట్టపరమైన చర్యలు తీసుకోబడును అని, అన్ని రకాల ఉత్పత్తులు చట్ట పరిధిలో అమ్మవలెనని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు సుధాకర్, మండల వ్యవసాయ అధికారి నిరంజన్, మండల డీలర్లు పాల్గొన్నారు.

వన్ సైడ్ పార్కింగ్‌కు సహకరించాలి : సీఐ

విశాలాంధ్ర - బనగానపల్లె: బనగానపల్లె పట్టణంలో ట్రాఫిక్ సహకరించాలని పట్టణ సీఐ గంటా సుబ్బారావు కోరారు. బనగానపల్లె పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణలో బాగంగా జీఎం టాకీస్ సర్కిల్ నుండి పొట్టి శ్రీరాములు సర్కిల్ వరకు రోడ్డు పక్కన గల షాప్‌లకు సంబందించిన యజమానులతో సమావేశం నిర్వహించారు. షాప్‌కు వచ్చు వాహనదారుల వాహనాలను ఒక వారం రోజులు రోడ్డుకు కుడి వైపు, ఒక వారం రోజులు ఎడమ వైపు వాహనాలను షాప్ ఓనర్‌లు పెట్టించవలేనని ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు(వీఐపీ)ల వాహనాలకు వన్ సైడ్ పార్కింగ్ ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం కలిగించరాదని సూచించారు.

శ్రీశ్రీశ్రీ పూదోట గురులింగ అవధూత స్వామి

విశాలాంధ్ర - బనగానపల్లె : పట్టణంలోని గొల్ల పేటలో శ్రీశ్రీశ్రీ పూదోట లింగ అవధూత స్వామి ఆరాధన మహోత్స వాల్లో భాగంగా రాష్ట్ర రోడ్డు, భవనాల శాఖమాత్యులు బీసీ జనార్ధన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిర రెడ్డి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీశ్రీశ్రీ పూదోట లింగ అవధూత స్వామి మఠం అనువంశిక ప్రధాన అర్చకులు శివ ప్రసాద్ ఆచారి, శరత్ కుమార్‌లు మొదట పూర్ణ కుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వేదోక్తంగా పూజ కార్యక్రమాలు నిర్వహించి మహా నైవేద్యం, మహా మంగళ హారతిని స్వామికి ఇచ్చారు. అనంతరం బీసీ ఇందిర రెడ్డి తీర్థ ప్రసాదాలు ఆలయ అర్చకులు అందచేసారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, స్వామి వారి కృపకు పాత్రులయ్యారు.

ఎరుకల అభివృద్ధికి పాటుపడతాం

విశాలాంధ్ర - ప్యాపిలి: ప్రభుత్వం నుంచి ఎరుకలకు వచ్చే పథకాలు వారికి అందితట్లు తమ వంతు కృషి చేస్తామని, ఎరుకల అభివృద్ధికి పాటు పడతామని నంద్యాల జిల్లా ఉపాధ్యక్షురాలు మనోరమ అన్నారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఏపీ ఎరుకల సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పాలపర్తి. శ్రీనివాస చక్రవర్తి నన్ను గుర్తించి జిల్లా ఉపాధ్యక్షురాలుగా పదవి ఇచ్చినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ప్రభుత్వం ఎరుకలకు మంచి రిజర్వేషన్లు ఉన్నాయని ఎరుకల విద్యార్థులకు తల్లిదండ్రులు ఉన్నత చదువులు చదివించాలని ఆమె కోరారు. ఎరుకల జాతి అభివృద్ధికి తోడ్పడుతామని వారి సమస్యలను పరిష్కరిస్తామని, వారికి అందుబాటులో ఉంటానని ఆమె అన్నారు. మండల పరిధిలో ఉన్న ఎరుకలందరూ ఎరుక సేవా సంఘం మహిళ ఉపాధ్యక్షురాలుగా మనోరమ్మ ఎన్నిక పట్ల హర్షం వ్యక్తం చేశారు.

ఘనంగా విజయేంద్రతీర్థుల మధ్యరాధన

విశాలాంధ్ర-హొళగుంద: మండల కేంద్రమైన హొళగుందలో బుధవారం విజయేంద్రతీర్థుల 410 వ పంచారాత్రోత్సవాల సందర్భంగా మధ్య ఆరాధన ఘనంగా జరిగింది .విజయేంద్రతీర్థుల నిజ బృందావనానికి ప్రత్యేక పూజలు జరిపారు .స్వామివారికి తులసి పూజ, నిర్మల్య విసర్జన, పూల అలంకరణ, పురోహితులు వేద మంత్రోచరణలను చదివారు. మధ్య ఆరాధన సందర్భంగా విజయేంద్ర స్వామి వారిని రాఘవేంద్ర స్వామి వారిని, ఆంజనేయ స్వామిని, ఈశ్వర స్వామిని భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులతో ఆలయం కిటకిటలాడింది .రాత్రి భజన కీర్తన కార్యక్రమాలు జరిగాయి .భక్తులకు పురోహితులు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పురోహితులు పాండురంగాచార్, మురళీధర్, వెంకటేశాచార్, కృష్ణ చారి, పవమానాచార్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పంచరాత్రోత్సవాల సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 04, జూలై 2024

సెప్టెంబర్ మాసాంతానికి ఆస్పిరేషనల్ బ్లాక్సలో పురోగతి సాధించండి

జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష

విశాలాంధ్ర-బ్యూరో కర్నూలు : సెప్టెంబర్ 30 నాటికి నీతి ఆయోగ్ సంస్థ ఆస్పిరేషనల్ బ్లాక్స్(సంపూర్ణత అభియాన్) ప్రోగ్రాం కింద గుర్తించిన 6 అంశాల్లో సాచురేషన్ పద్ధతిలో 100 శాతం పురోగతి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం స్థానిక కలెక్టర్‌క్యాంప్ కార్యాలయంలో ఆస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రాం కింద జిల్లాలో నిర్వహించనున్న సంపూర్ణత అభియాన్ కార్యక్రమంపై సంబంధిత అధికారులతో జిల్లాకలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత ప్రభుత్వం ఆస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రాం కింద సంపూర్ణత అభియాన్ కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారన్నారు. కేంద్ర ప్రభుత్వ నీతి ఆయోగ్ సంస్థ ఆదేశాల మేరకు ఆస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రాం కింద జిల్లాలో సంపూర్ణత అభియాన్ కార్యక్రమాలు గురువారం నుండి శనివారంవరకు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. సంపూర్ణత అభియాన్ కార్యక్రమంలో 39 అంశాలు సాచురేషన్ పద్ధతిలో 100 శాతం తీసుకొని వెళ్లాల నేది ప్రభుత్వం లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు. మొదటి ఫేస్‌లో 6 అంశాలు-గర్భిణీ స్త్రీల యాంటి నేటల్ రిజిస్ట్రేషన్, మధుమేహంకి సంబంధించిన పరీక్షలు, హైపర్ టెన్షన్‌కి సంబంధించిన పరీక్షలు, ఐసీడీఎస్ ప్రోగ్రాం కింద న్యూట్రిషన్ తీసుకుంటున్న గర్భిణీ మహిళలు, సాయిల్ హెల్త్ కార్డుల జనరేషన్, రివాల్వింగ్ ఫండ్ అందుకున్న స్వయం సహాయక సంఘాలకు సంబంధించిన 6 అంశాల్లో సెప్టెంబర్ 30 లోపు సాచురేషన్ పద్ధతిలో 100 శాతం సాధించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదే శించారు. 39 ఇండికేటర్‌లలో కూడా పురోగతి తగ్గకుండా మానిటర్ చేసుకోవాలన్నారు. గురువారం (నేడు) హొళగుంద, 5న మద్దికేర, 6న చిప్పగిరి మండలాల్లో సంపూర్ణత అభియాన్ కార్యక్రమాలకి సంబంధించిన సభలు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. సభలు నిర్వహించే సమయంలో ముఖ్యంగా సంబంధిత మండలాల్లో ఉండే ప్రజలకు అవగాహన కల్పించే విధంగా విద్యార్థులతో 6 అంశాలకు సంబంధించిన ప్లకార్డ్స్‌తో ర్యాలీ నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోలను కలెక్టర్ ఆదేశించారు.అదేవిధంగా సభప్రాంగణంలో వైద్య ఆరోగ్యశాఖ, ఐసీడీఎస్, డిఆర్డిఎ శాఖలకు సంబంధించిన స్టాల్స్ ను కూడా ఏర్పాటు చేసిసంబంధిత 6అంశాల మీద ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.తదనంతరం హొళగుంద, మద్దికేర, చిప్పగిరి మండలాల్లో నిర్వహించనున్న సంపూర్ణత అభియాన్ కార్యక్ర మాలకి సంబంధించిన యాక్షన్ ప్లాన్ గురించి సంబంధిత మండలాల ఎంపీడీవో లను అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు. క్యాంప్ కార్యాలయంలో సీపీవో హిమప్రభాకర్ రాజు, జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి, బీసీ సంక్షేమ శాఖాధికారిణి వెంకట లక్ష్మమ్మ, డిఆర్డిఏ పీడీ సలీం బాష, జిల్లా వ్యవసాయ అధికారిణి వరలక్ష్మి, డీఎంహెచ్‌వో డా.ప్రవీణ్‌కుమార్, పాల్గొన్నారు.

దేశ వ్యాప్త విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయండి

- ▶నెట్, నీట్ అభ్యర్థులకు న్యాయం చేయాలి
- ▶పరీక్షల నిర్వహణను రాష్ట్ర ప్రభుత్వాలకి అప్పజెప్పాలి
- ▶పిహెచ్‌డి దరఖాస్తులకు నెట్ విధానాన్ని తొలగించాలి
- ▶ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.సోమన్న డిమాండ్

విశాలాంధ్ర-కర్నూలు : నేడు జరగనున్న విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సోమన్న పిలుపు నిచ్చారు. బుధవారం ఏఐఎస్ఎఫ్ ఓర్వకల్ మండల సమితి ఆధ్వర్యంలో ఓర్వకల్ మండలంలోని ఆర్సి రెడ్డి జూనియర్ కళాశాలలో విద్యార్థుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని బిజెపి ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటి నుంచి విద్యావ్యవస్థ పూర్తిగా నాశనం అవుతోందని నూతన జాతీయ విద్యా విధానం పేరుతోటి పాఠశాల మూసివేతను తీసుకురావడం సిగ్గుచేటటువంటి విషయమని ఇప్పటికే వేల పాఠశాలలు మూసివేశారన్నారు. ఈ పాఠశాలల మూసివేత నిర్ణయానికి వ్యతిరేకంగా జాతీయ విద్యా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి పరీక్షలను రాష్ట్రాలకు అప్పజెప్పాలన్నారు.నీట్ పైన సమగ్ర విచారణ జరిపించి ఎన్టిఏని రద్దు చేయాలని, నీట్‌ని రద్దుచేసి అక్రమా లకు పాల్పడినటువంటి వారి మీద కఠిన చర్యలు చేపట్టాలని వీటన్నిటికీ బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వీటి మీద రాష్ట్ర ప్రభుత్వాలు కూడా తక్షణమే స్పందించాలని లేని పరిస్థితుల్లో రాబోయే రోజులలో విద్యార్థి లోకాన్ని విద్య వ్యవస్థను నాశనం చేయడానికి కేంద్రప్రభుత్వం పూనుకుంటా ఉందన్నారు. రాష్ట్రాలకు ఉన్నటువంటి స్వేచ్ఛని కూడా కేంద్ర విద్యా వ్యవస్థ నాశనం చేస్తా ఉందని దీనిమీద తక్షణమే రాష్ట్ర ముఖ్యమంత్రులు కూడా స్పందించి నేటి మీద అసెంబ్లీలో చర్చించాలన్నారు. దేశవ్యాప్తంగా గురువారం (నేడు) జరిగే కేజీ నుండి పీజీ వరకు గల విద్యా సంస్థల బంద్ ను విజయవంతం చేయాలని విద్యార్థులు ప్రత్యక్షంగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అర్జున్, సుమన్, సుధీర్, పురుషోత్తం, అఖిల్, తేజ తదితరులు పాల్గొన్నారు.

బంద్ జయప్రదం చేయండి

కోడుమూరు: నీట్,యూజీసీ నెట్ పరీక్ష పేపర్ లీక్ లను నిరసిస్తూ గురువారం దేశవ్యాప్తంగా కేజీ నుండి పీజీ వరకు విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బి.రంగస్వామి విద్యార్థులకు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి బంద్‌కు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రంగస్వామి మాట్లాడుతూ వన్ నేషన్-వన్ ఎగ్జామ్ ముసుగులో మొత్తం పరీక్షల వ్యవస్థ కుప్ప కూలిందన్నారు. ప్రస్తుతం విద్యార్థుల విద్యా భవిష్యత్తు ప్రమాదంలో ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు.నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టిఏ) జాతీయస్థాయి పరీక్షలు నిర్వహించడంలో విఫలమైందన్నారు. తీవ్రమైన అవకతవకలు, వ్యత్యాసాలతో జరిగిన నెట్ పీజీ పరీక్షకు బాధ్యత వహించి కేంద్ర ప్రభుత్వం వాయిదా వేసిందన్నారు.గత నెల 4న ప్రక టించిన నీట్ పరీక్షా ఫలితాలు పారదర్శకంగా లేవని,పేపర్ లీక్‌పై ఫిర్యాదులు వెల్లువెత్తాయని చెప్పారు.దీంతో లక్షల మంది విద్యార్థులు నష్టపోయారని,కేంద్రీకృత పరీక్షలు విద్యను ప్రైవేటీకరించడాన్ని, కోచింగ్‌సెంటర్ల సంస్కృతిని పెంపొందించి, ప్రోత్సహిస్తున్నదని ఇది అత్యంత ప్రమాదకరమని పేర్కొన్నారు. ఉన్నత విద్య మాత్రమే కాకుండా పాఠశాల విద్యా పరిస్థితి కూడా దారుణంగా ఉందన్నారు.దేశంలో విద్య,ప్రజాస్వామ్యంపై దాడికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా విద్యార్థిసంఘాలు బంద్‌కు పిలుపునిచ్చాయని చెప్పారు. విద్యాసంస్థల యాజమాన్యాలు, మేధావులు, ప్రజాసంఘాల నాయకులు,విద్యార్థిని-విద్యార్థులు, తల్లిదండ్రులు బంద్‌లో పాల్గొని,తరగతులను బహిష్కరించి ర్యాలీల్లో నిరసన కార్యక్రమాలలో పాల్గొని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల నాయకులు సిద్ధు,కిషోర్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆలూరు: ఈనెల 4న దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు కోరారు. బుధవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆలూరు నియోజవర్గంలోని మండలాల్లో విద్యాసంస్థల బంద్ చేయాలని తెలపడం జరిగింది. దేశవ్యాప్తంగా గురువారం (నేడు) విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయండి. మరియు నీట్ పరీక్షను కేంద్ర ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలి, లీకులకు కారణమైన ఎన్టిఏ సంస్థను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నేడు జరగబోయే బంద్‌ను కేజీ నుండి పీజీ వరకు అన్ని విద్యాసంస్థలు సహకరించి బంద్ ను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు తనుష్ భారత్, షాకీర్, ధనంజయ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-గోనెగండ్ల: నీట్, యూజీసీనెట్ పరీక్ష పేపర్ లీక్‌ను నిరసిస్తూ గురువారం (నేడు) దేశవ్యాప్తంగా కేజీ నుండి పీజీ వరకు విద్యాసంస్థలను బంద్ చేయాలని మండలంలో విద్యార్థి సంఘాలు బుధవారం పిలుపునిచ్చాయి. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ తాలూకా అధ్యక్షుడు మునిస్వామి, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు రంగస్వామి, పిడిఎఫ్ఓ మనోహర్‌లు మాట్లాడుతూ వన్ నేషన్- వన్ ఎగ్జామ్ ముసుగు లో మొత్తం పరీక్ష వ్యవస్థ కుప్ప కూలిందని విద్యార్థుల విద్యా భవిష్యత్తు ప్రమాదంలో పడిందనినేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టిఏ)జాతీయస్థాయి పరీక్షలను నిర్వహించడంలో విఫలమైందన్నారు. తీవ్రమైన అవకతవకలకు, వ్యత్యాసాలతో జరిగిన నెట్ పీజీ పరీక్షకు బాధ్యత వహించి వాయిదా వేసిందన్నారు. జూన్ 4న ప్రకటించిన నీట్ పరీక్షా ఫలితాలు పారదర్శకంగా లేవని పేపర్ లీక్ పై ఫిర్యాదులు వెల్లువెత్తడంతో లక్షల మంది విద్యార్థులు నష్టపోయారు. నీట్ యూజీసీ నెట్ పేపర్ లీకేజ్ లకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని అదేవిధంగా ఎన్ టి ఏ సంస్థను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.

స్వచ్ఛభారత్‌కు ట్రాక్టర్లు మంజూరు

విశాలాంధ్ర-తుగ్గలి: కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛభారత్ కింద విడుదల చేసిన ట్రాక్టర్లను ఎమ్మెల్యే కే.ఈ. శాంబాబు బుధవారం నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండలో పంపిణీ చేశారు. తుగ్గలి మండలానికి 4 ట్రాక్టర్లు మంజూరు అయినట్లు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా తుగ్గలి నాగేంద్ర మాట్లాడుతూ తుగ్గలి, రాతన, చెన్నంపల్లి పగిడిరాయి గ్రామాలకు మంజూరు అయినటువంటి ట్రాక్టర్లను గ్రామాలలో పారిశుద్ధ పనులకు ఉపయోగించాలన్నారు. గ్రామపంచాయతీలకు చెందిన ట్రాక్టర్ను ఎమ్మెల్యే శాంబాబుతో పాటు పంచాయతీ సేకరిట్రీలు శివ,రాజు నాయక్,మరియు గ్రామ టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర, గ్రామ సర్పంచ్ రవి,మనోహర్ చౌదరి,మాజీ జడ్పీ చైర్మన్ బత్తిన వెంకటరాముడు,వెంకటపతి, ఈశ్వర్ రెడ్డి,డీలర్ సుంకన్న,ఈఓఆర్డి గోపాల్ లు ప్రారంభించారు.

ఈసందర్భంగా ఎమ్మెల్యే శ్యాంబాబు మాట్లాడుతూ స్వచ్ఛభారత్ ట్రాక్టర్ ద్వారా గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామాలలో పారిశుద్ధ కార్మికుల ద్వారా పారిశుధ్య పనులను నిర్వహించాలని ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తుగ్గలి మండల పంచాయతీ కార్యదర్శులు, మండల టిడిపి నాయకులు,కార్యకర్తలు,పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

విశాలాంధ్ర-పత్తికొండ: గ్రామాలను పరిశుభ్రంగాఉంచుకొని,స్వచ్ఛ గ్రామ అభివృద్ధికి పాటువడాలని ఎమ్మెల్యే కేఈ. శ్యాంబాబుపిలుపు నిచ్చారు. బుధవారం మండలంలోని నలకదొడ్డి గ్రామ పంచాయతీకి మంజూరైన ట్రాక్టర్‌ను ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంగ్రామపంచాయతీల అభివృద్ధికి విడుదల చేసిన కేంద్రం నిధులు పక్కదారి పట్టించి, గ్రామ పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేయడం జరిగిందని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన నెలరోజులల్లోగా గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేసేందుకు ముందడుగు వేయడం శుభ పరిణామన్నారు. గ్రామ ప్రజలు వ్యర్థ పదార్థాలను ట్రాక్టర్లలో వేసి, స్వచ్ఛ గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు బత్తిన లోకనాథ్, పంచాయతీ కార్యదర్శి పవన్‌కుమార్, టీడీపీ మండల కన్వీనర్ కడవల సుధాకర్, నాయకులు రఘు శేఖర్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కుల ధ్రువీకరణ పత్రాల జారీలో నిర్లక్ష్యం తగదు

నగరపాలక కమిషనర్ ఏ.భార్గవ్ తేజ



విశాలాంధ్ర-కర్నూలు సిటీ : కుల ధ్రువీకరణ పత్రాల జారీలో నిర్లక్ష్యం వహించడం తగదని నగర పాలక సంస్థ కమిషనర్ ఏ.భార్గవ్ తేజ అన్నారు. బుధవారం నగరపాలక కౌన్సిల్ హాలులో కమిషనర్ విఆర్వోలతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అర్బన్ తహసీల్దార్ మోహన్ కుమార్ హాజరయ్యారు. సుమోటోగా మొత్తం 32,320 కుల ధ్రువీకరణ పత్రాల జారీ చేయాల్సి ఉండగా, ఇప్పటికి 8,027 పత్రాలకు మాత్రమే పరిశీలనా ప్రక్రియ జరగడంపై కమిషనర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. వెంటనే మిగిలిన 24,293 వేల మంది ఇళ్ళకు వెళ్ళి అర్హులను గుర్తించి, కుల పత్రాల జారీకి ఎమ్మార్వోలకు సిఫార్సు చేయాలని పేర్కొన్నారు. ఒక ప్రణాళిక రూపొందించుకొని రోజువారీ టార్గెట్లతో ఈ నెల 13వ తేదీ నాటికి తప్పనిసరిగా కుల ధృవీకరణ పత్రాల జారీ ప్రక్రియ పూర్తి చేయాలని కమిషనర్ ఆదేశించారు.

రోడ్డుకు ఇరువైపులా కాలువలు నిర్మించండి

విశాలాంధ్ర-తుగ్గలి: మండల కేంద్రమైన తుగ్గలిలోని ప్రధాన రోడ్డుకు ఇరువైపులా మురికి కాలువలు లేక రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఇళ్ల నీరు రోడ్డు మీదకు రావడంతో సిమెంటు రోడ్డు కాస్త గుంతల మయమయ్యే పరిస్థితి నెలకొందని వాహనదారులు పాదచారకులు వాపోతున్నారు.గత ప్రభుత్వంలో సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా ప్రయోజనం శూన్యమన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే శ్యామ్ కుమార్ చొరవ తీసుకొని రోడ్డుకు ఇరువైపులా మురికి కాలువను నిర్మించాలని వాహనదారులు, పాదచారకులు కోరుతున్నారు.

అతిసారపై అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-కర్నూలు సిటీ: అతిసార పట్ల అప్రమత్తంగా ఉండాలని రాష్ట్రీయ బాలస్వాస్థ్య కార్యక్రమ సమన్వయకర్త హేమలత సూచించారు. బుధవారం స్థానిక కుమ్మరిగేరి అంగన్వాడీ కేంద్రాన్నీ ఆమె సందర్శించినారు. అనంతరం తల్లులకు అతిసార నివారణపై అవగాహన కల్పించినారు.మూడేళ్ల నుంచి ఐదేళ్ల చిన్నారుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షాకాలన్ని దృష్టిలో ఉంచుకొని అతిసార వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని,సీజనల్ వ్యాధులపై అందరూ అప్రమత్తంగా ఉండాలని భోజనానికి ముందు,మరుగుదొడ్డి ఉపయోగించిన తర్వాత చేతులు శుభ్రంగా కడుకోవాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. మొదటి 6 నెలలు పిల్లలకు తప్పనిసరిగా తల్లిపాలు మాత్రమే తాగించాలని తెలిపారు. పిల్లలకు తాజా వేడి ఆహారమే తినిపించాలని కోరారు. ఎక్కడైనా డయేరియా కేసులు నమోదు అయితే వెంటనే ఆరోగ్య కార్యకర్తలకు విషయం తెలియజేయాలని అంగన్వాడీ టీచర్లకు ఆదేశించినారు. ఓఆర్ఎస్ ద్రావణం తయారుచేయు విధానం,చేతి శుభ్రత గురించి అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందిని ఆదేశించినారు. ఈ సందర్భంగా అతిసార నివారణకు సంబంధించిన గోడ పత్రాలు అంగన్వాడీ టీచర్లు మరియు ఆశా కార్యకర్తలు వైద్య సిబ్బందితో కలిసి ఆమె విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు, సుజాత, అంగన్వాడీ టీచర్లు సావిత్రి, బాలదుర్గమ్మ, సుబ్బలక్ష్మి, ఆశా కార్యకర్తలు కవిత మద్దమ్మ, ఖలీల్ పాల్గొన్నారు.

జిల్లాలోని నీటి పారుదల ప్రాజెక్టుల పరిస్థితిపై సమగ్ర నివేదిక ఇవ్వండి-జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-కర్నూలు : జిల్లాలో నీటి పారుదల ప్రాజెక్టుల పరిస్థితిపై సమ గ్ర నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో జలవనరులు, ఆర్డబ్ల్యూఎస్ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా టిబిపి ఎల్లెల్సీ, ఆలూరు బ్రాంచ్ కెనాల్, కేసీ.కెనాల్, హంద్రీ నీవా, సంజీవ య్య సాగర్ , వేదవతి, ఆర్డీఎస్,కోట్ల విజయభాస్కర్ రెడ్డి బ్యారేజి గూగుల్ మ్యాప్‌ల ద్వారా పరిశీలించి జిల్లాకలెక్టర్ కూలంకషంగా తెలుసుకున్నారు. తుంగభద్ర ఎల్ఎల్సీ కెనాల్ ఎక్కడ ప్రారంభం అయింది,ఎక్కడ ఎండ్ అవుతుంది, దాని నుండి మన జిల్లాకు ఎంత మేర నీటిని విడుదల చేస్తున్నారు, కర్నూలు నగరం తాగునీటి అవసరాలు ఎలా తీరుస్తున్నారు అన్న విషయాలను జలవనరుల శాఖ ఎస్ఈని అడిగి తెలుసుకున్నారు. తుంగభద్ర ఎల్ఎల్సీ కెనాల్ ద్వారా జిల్లాలోని 194 గ్రామాల్లో 1,51,134 ఎకరాల ఆయ కట్టుకు సాగునీటిని, తాగునీటిని కూడా అందించడం జరుగుతోందని, తుంగభద్ర డ్యాం నీటి లభ్యతను బట్టి నీటిని కేటాయించడం జరుగుతోందని ఇరిగేషన్ ఎస్ఈ కలెక్టర్ కు వివరించారు. అలాగే సుంకేసుల బ్యారేజ్ నీటి సామర్థ్యం, సంజీవయ్య సాగర్ సామర్థ్యం పెంపు పనులు, కేసీ కెనాల్ ద్వారా ఆయకట్టు వివరాలు, హంద్రీ నీవా పనులు,వేదవతి ప్రాజెక్టు, ఆర్డీఎస్ ప్రాజెక్టు పనులు ఎంతవరకు జరిగాయి, 68 చెరువుల నిర్మాణ పనులను ఇరిగేషన్ ఎస్ఈ కలెక్టర్ కు వివరించారు.అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అన్ని నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించి సమస్యలు ఏమున్నాయి, ఆర్థికంగా నిధుల అవసరం, ప్రభుత్వం నుంచి కావలసిన అనుమతులు, అంతర్రాష్ట్ర సమస్యలు, ప్రాజెక్టుల ప్రస్తుత పరిస్థితి గురించి సమగ్రంగా నివేదిక ఇవ్వాలని ఇరిగేషన్ ఎస్ఈ ని ఆదేశించారు.అలాగే ప్రతి ప్రాజెక్టుకు నది ఎక్కడ మొదలవుతుంది, ట్రిబ్యుటరీలు, క్యాచ్మెంట్ ఏరియా, జలాశయాలు, డిస్ట్రిబ్యూటరీ కెనాల్ మ్యాప్ లను విడివిడిగా జనరేట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు..ప్రాజెక్టులు,జలాశయాల్లో నీటి లభ్యతను గుర్తించడానికి సెన్సార్ వ్యవస్థను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం తుంగభద్ర డ్యాం నుంచి నీటి విడుదల పై చర్చించేందుకు ప్రజా ప్రతినిధులతో చర్చించి ఐఎబి సమావేశం ఏర్పాటు కు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఇరిగేషన్ ఎస్ఈ ని ఆదేశించారు.త్రాగు నీటి పథకాలను ప్రజలకు ఇబ్బంది లేకుండా సక్రమంగా నిర్వహించడం తో పాటు నీటిని ఎప్పటికప్పుడు పరీక్షిస్తూ ఉండాలని కలెక్టర్ ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈని ఆదేశించారు. త్రాగు నీటి పథకాలకు సంబంధించిన ఇరిగేషన్ సోర్సెస్ వివరాల నివేదికలను, మ్యాపులను సిద్ధం చేయాలని పంపించాలని కలెక్టర్ ఆదేశించారు..జల్ జీవన్ మిషన్‌లో భాగంగా ఇప్పటివరకు 1026 పనులు పూర్తి చేయడం జరిగిందని ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ కలెక్టర్ కు వివరించారు.ఈ సమావేశంలో ఇరిగేషన్ ఎస్ఈ రెడ్డి శేఖర్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

విశాలాంధ్ర-గోనెగండ్ల: మండల కేంద్రమైన గోనెగండ్లలో దివ్యాంగులు కార్యాలయం వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూ.3వేల నుంచి రూ.6వేలకు పింఛన్ పెంచి నందుకు గోనెగండ్ల మండలంలో ఉన్న దివ్యాంగులు అందురూ కలసి ప్రధాని నరేంద్ర మోడీ, చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌ల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి కేక్‌కట్ చేశారు. ఈ కార్యక్రమంలో సోమన్న, మునిస్వామి, మహదేవ్, అబ్దుల్, నాగశేషమ్మ, నరసింహుడు, రంగేష్, కడియాల వెంకటేశ్వర్లు,సుంకన్న, శారద, సరోజ, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రి గడ్కరీని కలిసిన ఎం.పి.బస్తిపాటి

విశాలాంధ్ర-కర్నూలు సిటీ : కర్నూలు జిల్లా అభివృద్దే ధ్యేయంగా కర్నూలు ఎం.పి బస్తిపాటీ నాగరాజు ముందు కెళ్తున్నారు.పార్లమెంట్ సమా వేశాల్లో భాగంగా నాగరాజు జిల్లా అభివృద్ధికి సహకరించాలంటూ పలువురుకేంద్ర మంత్రులను కలుస్తూ అభ్యర్థిస్తున్నారు. బుధవారం ఢిల్లీలో కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ జైరామ్ గడ్కరీని ఆయన కార్యాలయంలో ఎంపీ నాగరాజు కలిశారు. కర్నూలు-బళ్లారికి హైవే రోడ్డు నిర్మించాలని, కర్నూలు టోల్ గేట్ నుండి పంచలింగాల గ్రామం వరకు సర్వీస్ రోడ్డును విస్తరణ చేయాలని, అలాగే వెంకటరమణ కాలనీ అండర్ పాస్ వద్ద ఉన్న సర్వీస్ రోడ్డును విస్తరణ చేపట్టాలని గడ్కరీకి వినతిపత్రం సమర్పించారు. దీనిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని నాగరాజు చెప్పారు.కర్నూలు-బళ్లారి హైవే రోడ్డు ఏర్పాటు తో పాటు రోడ్ల విస్తరణకు హామీ ఇచ్చినట్లు తెలిపారు.

ఆదోని మున్సిపల్ ఛైర్‌పర్సన్ మార్చేందుకు రంగం సిద్ధం...?

42వ వార్డు కౌన్సిలర్ సీహెచ్ లోకేశ్వరి

విశాలాంధ్ర- ఆదోని : ఆదోని మున్సిపాలిటీలో 42 వార్డులు వుండగా 41 మంది కౌన్సిలర్లు వైసీపీ నుండి ఒక వార్డులో టీడీపీ కౌన్సిలర్లుగా గెలుపొందారు నాడు. అధికారంలో వున్నప్పుడు ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి 27వ వార్డు కౌన్సిలర్ బోయ శాంతను మున్సిపల్ చైర్‌పర్సన్‌గా కౌన్సిలర్‌లతో ఏకగ్రీవంగా తీర్మానం చేసి ఎన్నుకున్నారు. పార్టీకి విధేయుడిగా వున్న సింహం నాగేంద్ర భార్య బోయ శాంతను మునిపల్ చైర్‌పర్సన్‌గా ఎన్నుకోవడం పట్ల అప్పట్లో పట్టణంలో ప్రజలు, నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం మారడంతో కౌన్సిల్‌లో ఒకే ఒక్క కౌన్సిలర్‌గా వున్న టీడీపీ 1వ వార్డు కౌన్సిలర్ పార్వతీని చైర్‌పర్సన్‌గా చేయాలని ప్రయ్నత్నాలు చేసినప్పటికి వైసీపీ కౌన్సిలర్‌ల నుండి మద్దతు లేకపోవడంతో అంతటితోనే ఆ ఎన్నిక ఆగిపోయిందని చెప్పవచ్చు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి రాకపోవడంతో పార్టీకి చెందిన ముగ్గురు కౌన్సిలర్లు ఎమ్మెల్యే పార్థసారధి ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. వైసీపీకి చెందిన 38 మంది కౌన్సిలర్లు ఇప్పటికి అదే పార్టీలోనే వుండడంతో, వైసీపీ చెందిన కౌన్సిలర్‌లలోనే బీసీ సామాజిక వర్గానికి చెందిన స్టోర్ డీలర్ సీహెచ్ నాగరాజు భార్య 42వ వార్డు కౌన్సిలర్ సీహెచ్ లోకేశ్వరిని మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఎన్నుకునేందుకు వైసీపీ నాయకులు ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిసింది.

ఎన్నడూ లేని విధంగా ఒకే పార్టీకి చెందిన చైర్‌పర్సన్‌ను మారనుండడంతో పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. వైసీపీ మున్సిపల్ చైర్మన్‌ను మార్చుకొని తమ పట్టును వదులుకోకుండ, కౌన్సిల్‌లో పట్టణాభివృద్ధికి సంబంధించిన ప్రతి బిల్లు, పనులపై, అధికారపార్టీ వాళ్లు పెట్టే పనులపై పట్టు సాధించేందుకు చైర్ పర్సన్‌ను మార్చేందుకు వైసీపీ రంగం సిద్ధం చేసినట్లు సమాచారం.

నాసాలో సత్తాచాటిన శ్రీచైతన్య విద్యార్థులు

విశాలాంధ్ర-కర్నూలు ఎడ్యుకేషన్: కర్నూలు నగరంలోని శ్రీనగర్ కాలనీలో ఉన్న శ్రీ చైతన్య పాఠశాలలో చదువుతున్న 32 మంది విద్యార్థులు నాసా ఓరియన్ ప్రాజెక్టు పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ చాటారు. అందులో ఎనిమిది మంది విద్యార్థులు నాసాలో అంతర్జాతీయ స్థాయిలో తృతీయ బహుమతిని కైవసం చేసుకున్నారు. జాతీయ నాసా స్థాయిలో తృతీయ స్థానంలో ప్రతిభను కనపరిచిన విద్యార్థులను ఉద్దేశించి శ్రీ చైతన్య పాఠశాలల ఏజీఎం సురేష్ గారు విద్యార్థులకు నాసా వారు పంపిన సీల్డ్ లను, మెడల్స్ లను మరియు సర్టిఫికెట్లను అందజేసి విద్యార్థులను అభినందించి ఈ సందర్భంగా వారు మాట్లాడారు. విద్యార్థులను అంతరిక్ష పరిశోధన రంగంలో విజ్ఞాన అభివృద్ధి సాధించడానికి ఇటువంటి నాసా కార్యక్రమాలు ఎంతగానో తోడ్పడతాయని తెలిపారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బంగారు బాబు సిల్వర్ జూబ్లీ డిగ్రీ కాలేజ్ కెమిస్ట్రీ లెక్చరర్, డా. సూర్యనారాయణ గారు (విజయదుర్గ డిగ్రీ కాలేజ్ ఫౌండర్) పాఠశాల ఆర్ ఐ రామాంజనేయులు గారు, ప్రిన్సిపాల్ సుహాసిని గారు, కోఆర్డినేటర్ నాగేశ్వరరావు గారు, ధీన్ మహమ్మద్ హుస్సేన్, నాసా ఇన్చార్జ్ స్వాతి గారు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గుండెపోటు వచ్చిన వారికి గోల్డెన్ అవర్ చాల కీలకం

విశాలాంధ్ర బ్యూరో-కర్నూలు : గుండెపోటు వచ్చిన రోగికి మొదటి గంట సమయాన్ని గోల్డెన్ అవర్ చాలా కీలకమైనదన్నారు. కిమ్స్ హాస్పిటల్ అత్యవసర విభాగాధిపతి డా. వద్ది మురళీకృష్ణ. గతనెల నుంచి మూడు దశలుగా కిమ్స్ హాస్పిటల్ కర్నూలులో ఈ గోల్డెన్ అవర్‌పై అవగాహన సదస్సులు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. బుధవారం ఈసదస్సు అమెరికన్ హార్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బేసిక్ లైఫ్ సపోర్ట్ కార్యక్రమం నిర్వహించామని పేర్కొన్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గోల్డెన్ అవర్లో అత్యవసరపు మెళకువలు పాటించడానికి ఇలాంటి అవగాహన సదస్సులు ఎంతగానో ఉపయోగ పడతాయని సూచించారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారిని ఆసుపత్రికి తరలించేలోపు కొన్ని చిన్న మెళుకువలు ద్వారా అత్యవసర స్థాయి ప్రథమ చికిత్స అందించి కాపాడవచ్చున్నారు.బిఎల్ఎస్ ద్వారా నిండు ప్రాణాన్ని కాపాడగలమన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగికి వీలైనంత త్వరగా సిపిఆర్ చేయాలన్నారు. ఇలా అవగాహనా సదస్సులు ఎంతో తోడ్పడు తాయని తెలిపారు. జిల్లాలోని వైద్యులకు, నర్సింగ్‌స్టాఫ్‌కు ఈ సదస్సు నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. మేనేజింగ్ డైరెక్టర్ డా.సుధాకర్, డా.రఫీక్ అహ్మద్, యూనిట్‌హెడ్ సునీల్ సేపూరి, ఆపరేషనల్ హెడ్ ధీరజ్, సహృదయలీడ్ ఇన్‌స్ట్రక్టర్ డా.సునీల్‌యాదవ్, టీవీ డా.రాఘవ, డా.నజీర్‌లు పాల్గొన్నారు.

విశాలాంధ్ర 72వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

సంచలనమైన కథనాలతో దిన దినాభివృద్ధి చెందుతున్న విశాలాంధ్ర 72వ వార్షికోత్సవం సందర్భంగా పత్రికా యాజమాన్యానికి, విలేకరులకు, అధికారులకు, సిబ్బందికి ఇవే మా హార్థిక

శుభాకాంక్షలు

వెంకటేశ్వర్లు	శంకర్
ఎస్.సి.హాస్టల్ వార్డెన్, కంబాలపాడు	బి.సి.హాస్టల్ వార్డెన్, కంబాలపాడు

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, గురువారం 04, జూలై 2024

ఆస్తిని అమ్మి తిరగబడుతున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-పెద్దకడబూరు : ఆస్తిని అమ్మి డబ్బులు తీసుకొని మళ్లీ తన ఆస్తి తనకే కావాలని తప్పుడు కేసులు పెడుతూ తిరగబడుతున్న ఉప్పర శివన్న, ఉప్పర ఈరన్నలపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని పెద్ద కడబూరు గ్రామానికి చెందిన ఉప్పర రామలింగప్ప, ఆయన కుమారులు లక్ష్మీకాంత్, భాస్కర్ డిమాండ్ చేశారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ పెద్దకడబూరులో ఉప్పర పెద్ద ఉరుకుందప్పకు 4.33 ఎకరాల వ్యవసాయ భూమి ఉందన్నారు. ఆ భూమిని అతనికి ముగ్గురు కుమారులకు 1.44 ఎకరాలను సమానంగా వాటాలను పంచాడన్నారు. శివన్న తన వాటాకు వచ్చిన 1.44 ఎకరాలను అప్పులు ఉన్నందున యమునప్పకు 42 సెంట్లను ఏ డాక్యుమెంట్ లేకుండానే అమ్ముకోవడం జరిగిందని తెలిపారు. మిగిలిన ఎకరా రెండు సెంట్లు భూమిని ఉప్పర రామలింగప్ప భార్య లక్ష్మీదేవికి 2004లో అమ్మడం జరిగిందన్నారు. ఉప్పర శివన్నకు ఎలాంటి భూమి లేదన్నారు. 18 సంవత్సరాల తర్వాత ఉప్పర శివన్న కుమారుడు ఉప్పర ఈరన్న దురుద్దేశంతో తన తండ్రి అమ్ముకున్న భూమిని మళ్లీ మాకు కావాలని దొంగ డాక్యుమెంట్లు సృష్టించి కోర్టుకు వెళ్లడం తప్పుడు కేసులు పెట్టడం జరిగిందని తెలిపారు. ఇప్పటికైనా ఉప్పర ఈరన్న వాస్తవాలు తెలుసుకుని తప్పుడు కేసులు విరమించు కోవాలని, ఉప్పర రామలింగప్ప ఆయన కుమారులు సాగు చేసుకుంటున్న భూమికి ఎలాంటి అవాంత రాలు కలిగించకూడదని వారు డిమాండ్ చేశారు.

ప్రభుత్వాసుపత్రుల్లో ప్రసవంతోనే తల్లి, బిడ్డ క్షేమం

విశాలాంధ్ర - కోడుమూరు: ప్రభుత్వాసుపత్రులలో గర్భావతులు ప్రసవిస్తేనే తల్లి బిడ్డ క్షేమంగా ఉంటారని జిల్లా పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ ఇందిర అన్నారు. బుధవారం ఆమె పట్టణంలోని స్థానిక 5వ సచివాలయంలో స్టాఫ్ డయేరియా క్యాంపెయిన్,వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని కో-లోకేటెడ్ కోడుమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్రీమంత్ మాదన్నతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఇందిరా మాట్లాడుతూ మాతా, శిశు సంరక్షణ కొరకు ప్రభుత్వం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి గర్భవతి క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. గర్భస్థ సమయంలో వైద్యాధికారి ప్రమాదకర పరిస్థితులను గుర్తించిన గర్భవతులను హై రిస్క్ గర్భవతిగా నమోదు చేసి వారికి ఆశ,ఆరోగ్య కార్యకర్తల పర్యవేక్షణలో వైద్య పరీక్షలన్నీ ఉంటాయన్నారు. ప్రతినెల వారిని సంరక్షిస్తూ నిపుణులైన డాక్టర్లచే ప్రభుత్వ ఆసుపత్రులలో పరీక్షలు చేయించాలని సూచించారు.రక్తహీనతతో బాధపడుతున్న గర్భవతులను తల్లిబిడ్డ ఎక్స్ప్రెస్ వాహనంలో ఉచిత రవాణా సౌకర్యం కల్పిస్తూ, ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా ఐరన్ శుక్రుజ్ సూది మందులు, రక్తము అవసరం ఉన్నవారికి రక్తం ఉచితంగా ఎక్కించి, రక్తహీనతను నివారించి ఉచిత ప్రసవాలు చేస్తారన్నారు. మాత,శిశు సంరక్షణ కొరకు ప్రధానమంత్రి మాతృ వందన యోజన పథకం కింద మొదటిసారి గర్భం దాల్చిన గర్భవతికి రూ.5000లు రెండవసారి గర్భవతిగా మొదటి గర్భంలో ఆడబిడ్డ ఉన్న వారికి ఆరువేలు అందిస్తుందని,జననీ సురక్ష యోజన పథకం క్రింద ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవించిన తల్లులకు రూ.వెయ్యి లబ్ధి చేకూరుస్తుందని చెప్పారు. ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంతో గర్భిణీ స్త్రీలకు ప్రతినెల 9,10వ తేదీల్లో 4వ నెల నుండి 9వ నెల వరకు ఉచిత పరీక్షలు,స్కానింగ్ నిర్వహిస్తారన్నారు. జనని శిశు సంరక్షణ కార్యక్రమంలో గర్భవతులకు సాధారణ, సిజేరియన్ ఆపరేషన్, మందులు, గర్భవతికి బాలింతకు, శిశువు ఆరోగ్య సమస్యలకు ఉచిత చికిత్స చేస్తారని తెలిపారు. ముఖ్యంగా ప్రతి గర్భవతి రక్తహీనత నివారణకు ఎక్కువగా ఐరన్ వంటి పోషకాలున్న నువ్వులు, కొబ్బరి, బెల్లం, ఆకుకూరలు, కూరగాయలు, మాంసముతోపాటు అంగన్వాడి కేంద్రాలలో అంగన్వాడి కేంద్రాలలో అందించే పోషక పదార్థాలను తీసుకోవలెనని తెలియజేశారు. తీవ్రమైన రక్తహీనతతో బాధపడుతున్న హై రిస్క్ గర్భవతులకు జిల్లా పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఈఓ నరసప్ప, హెల్త్ సూపర్వైజర్ ఉమాబాయి,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వనిత,ఆరోగ్య కార్యకర్త లక్ష్మమ్మ,ఆశా కార్యకర్తలు, గర్భిణ స్త్రీలు, బాలింతలు, కిశోరబాలికలు, ప్రజలు పాల్గొన్నారు

రైతులకు బిల్లులు తప్పనిసరిగా ఇవ్వాలి

విశాలాంధ్ర - కోవెలకుంట్ల: పట్టణంలో బుధవారం మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఎరువుల విత్తనాల పురుగుమందుల డీలర్లకు వ్యవసాయ సహాయ సంచాలకులు సుధాకర్ వ్యవసాయ అధికారి నిరంజన్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ అధికారి నిరంజన్ మాట్లాడుతూ రైతులకు అధీకృతమైన నాణ్యమైన ఉత్పత్తులను మాత్రమే అమ్మవలెనని, రైతులకు తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలని ఆయన అన్నారు. ఎరువులు, పురుగుమందులు అధిక ధరలకు అమ్మినచో చట్టపరమైన చర్యలు తీసుకోబడును అని, అన్ని రకాల ఉత్పత్తులు చట్ట పరిధిలో అమ్మవలెనని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు సుధాకర్, మండల వ్యవసాయ అధికారి నిరంజన్, మండల డీలర్లు పాల్గొన్నారు.

వన్ సైడ్ పార్కింగ్‌కు సహకరించాలి : సీఐ

విశాలాంధ్ర - బనగానపల్లె: బనగానపల్లె పట్టణంలో ట్రాఫిక్ సహకరించాలని పట్టణ సీఐ గంటా సుబ్బారావు కోరారు. బనగానపల్లె పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణలో బాగంగా జీఎం టాకీస్ సర్కిల్ నుండి పొట్టి శ్రీరాములు సర్కిల్ వరకు రోడ్డు పక్కన గల షాప్‌లకు సంబంధించిన యజమానులతో సమావేశం నిర్వహించారు. షాప్‌కు వచ్చు వాహనదారుల వాహనాలను ఒక వారం రోజులు రోడ్డుకు కుడి వైపు, ఒక వారం రోజులు ఎడమ వైపు వాహనాలను షాప్ ఓనర్‌లు పెట్టించవలేనని ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు(వీఐపీ)ల వాహనాలకు వన్ సైడ్ పార్కింగ్ ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం కలిగించరాదని సూచించారు.

శ్రీశ్రీశ్రీ పూదోట గురులింగ అవధూత స్వామి

విశాలాంధ్ర - బనగానపల్లె : పట్టణంలోని గొల్ల పేటలో శ్రీశ్రీశ్రీ పూదోట లింగ అవధూత స్వామి ఆరాధన మహోత్సవాల్లో భాగంగా రాష్ట్ర రోడ్డు, భవనాల శాఖమాత్యులు బీసీ జనార్ధన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిర రెడ్డి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీశ్రీశ్రీ పూదోట లింగ అవధూత స్వామి మఠం అనువంశిక ప్రధాన అర్చకులు శివ ప్రసాద్ ఆచారి, శరత్ కుమార్‌లు మొదట పూర్ణ కుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వేదోక్తంగా పూజ కార్యక్రమాలు నిర్వహించి మహా నైవేద్యం, మహా మంగళ హారతిని స్వామికి ఇచ్చారు. అనంతరం బీసీ ఇందిర రెడ్డి తీర్థ ప్రసాదాలు ఆలయ అర్చకులు అందచేసారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, స్వామి వారి కృపకు పాత్రులయ్యారు.

ఎరుకల అభివృద్ధికి పాటుపడతాం

విశాలాంధ్ర - ప్యాపిలి: ప్రభుత్వం నుంచి ఎరుకలకు వచ్చే పథకాలు వారికి అందితట్లు తమ వంతు కృషి చేస్తామని, ఎరుకల అభివృద్ధికి పాటు పడతామని నంద్యాల జిల్లా ఉపాధ్యక్షురాలు మనోరమ అన్నారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఏపీ ఎరుకల సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పాలపర్తి. శ్రీనివాస చక్రవర్తి నన్ను గుర్తించి జిల్లా ఉపాధ్యక్షురాలుగా పదవి ఇచ్చినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ప్రభుత్వం ఎరుకలకు మంచి రిజర్వేషన్లు ఉన్నాయని ఎరుకల విద్యార్థులకు తల్లిదండ్రులు ఉన్నత చదువులు చదివించాలని ఆమె కోరారు. ఎరుకల జాతి అభివృద్ధికి తోడ్పడుతామని వారి సమస్యలను పరిష్కరిస్తామని, వారికి అందుబాటులో ఉంటానని ఆమె అన్నారు. మండల పరిధిలో ఉన్న ఎరుకలందరూ ఎరుక సేవా సంఘం మహిళ ఉపాధ్యక్షురాలుగా మనోరమ్మ ఎన్నిక పట్ల హర్షం వ్యక్తం చేశారు.

ఘనంగా విజయేంద్రతీర్థుల మధ్యరాధన

విశాలాంధ్ర-హొళగుంద: మండల కేంద్రమైన హొళగుందలో బుధవారం విజయేంద్రతీర్థుల 410 వ పంచారాత్రోత్సవాల సందర్భంగా మధ్య ఆరాధన ఘనంగా జరిగింది .విజయేంద్రతీర్థుల నిజ బృందావనానికి ప్రత్యేక పూజలు జరిపారు .స్వామివారికి తులసి పూజ, నిర్మల్య విసర్జన, పూల అలంకరణ, పురోహితులు వేద మంత్రోచరణలను చదివారు. మధ్య ఆరాధన సందర్భంగా విజయేంద్ర స్వామి వారిని రాఘవేంద్ర స్వామి వారిని, ఆంజనేయ స్వామిని, ఈశ్వర స్వామిని భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులతో ఆలయం కిటకిటలాడింది .రాత్రి భజన కీర్తన కార్యక్రమాలు జరిగాయి .భక్తులకు పురోహితులు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పురోహితులు పాండురంగాచార్, మురళీధర్, వెంకటేశాచార్, కృష్ణ చారి, పవమానాచార్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పంచరాత్రోత్సవాల సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఎస్సీ కమిషన్ చైర్మన్ ఇవ్వాలి

విశాలాంధ్ర - కోసిగి: కర్నూలు జిల్లాలో వెనుకబడిన ప్రాంతమైన ఆదోని డివిజన్ పరిధిలో మంత్రాలయం మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన జై భీమ్ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు చిక్కం జానయ్య మాదిగకు ఎస్సీ సెల్ కమిషన్ చైర్మన్ ఇవ్వాలని జై భీమ్ ఎమ్మార్పీఎస్ నాయకులు జగ్గుల యోహాన్ మాదిగ , వందికోన. రాజేష్ లు ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిక్కం. జానయ్య మాదిగ జీవితాన్నే ఉద్యమాల కోసం అంకితం చేస్తూ ఉద్యమాలే ఊపిరిగా బ్రతుకుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో తక్కువ సమయంలో ఎవరు చేయలేని ఉద్యమాలు చేసి ప్రజా నాయకుడయ్యాడున్నారు. వెనుకబడిన ప్రాంతమైన డివిజన్లో దళితుల కోసం ఎనలేని పోరాటాలు చేశాడన్నారు. హెల్పింగ్ హాండ్స్ సొసైటీ అనే స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసి ఎన్నో సేవా కార్యక్రమాలు చేశాడన్నారు. ఎన్నో దశాబ్దాలుగా ఎస్సీ కమిషన్ చైర్మన్ లను ఇతర ప్రా ప్రాంతాల వారికి ఇవ్వడం జరిగిందని, ప్రస్తుతం ఉన్న టిడిపి ప్రభుత్వం ఆలోచించి దళితుల కోసం ప్రజా పోరాటాలు చేసే నాయకుడైన జానయ్యకు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ నాయకులు పాల్గొన్నారు.

సాహిత్య జీవితాన్ని ఉన్నతీకరిస్తుంది

విశాలాంధ్ర - ఆదోని రూరల్: పట్టణంలోని అక్షరశ్రీ కళాశాలలో యువత సాహిత్యమనె అంశంపై నిర్వహించిన సదస్సులో క్లుప్తమైన అంశాలను అరసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లూరు శివప్రసాద్ సుదీర్ఘంగా ఉపదేశించారు. ఈ కార్యక్రమానికి అరసం నాయకులు ప్రహల్లాద అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అరసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లూరు శివప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల్లో యువకుల్లో శాస్త్ర దృక్పథం కొరబడుతుందని, సాహిత్యాన్ని అధ్యయనం చేయడం ద్వారా శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవచ్చని తెలియజేశారు. విద్యార్థులు, యువకులను చైతన్యం కలిగించడానికి అభ్యుదయ రచయితల సంఘం ఇటువంటి సాహిత్య కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మత విద్వేషాల పట్ల రాజకీయ అవినీతిని యువత, విద్యార్థులు ప్రశ్నించాల్సిన అవసరాన్ని సాహిత్యం నొక్కి చెబుతుందని,ప్రతి ఒక్కరూ పుస్తకాల పఠనం,సాహిత్య అధ్యయనం అలవర్చుకోవడం ద్వారా ఉన్నతమైన సమాజాన్ని తీర్చించుకోవచ్చు అని పిలుపునిచ్చారు. అనంతరం శివప్రసాద్ ను అరసం సంఘం నాయకులు చాలువ గప్పి పూలమాలతో ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో స్వయంప్రభ, నాగజ్యోతి, కవికేసి, మల్లికార్జున, రాష్ట్ర కౌన్సిలర్ వీర చంద్ర యాదవ్, పట్టణ ప్రధాన కార్యదర్శి భీమరాజు, నాగేంద్ర గౌడ్‌లు పాల్గొన్నారు.

దళితులపై దాడి చేసిన నిందితులను అరెస్టు చేయాలి

విశాలాంధ్ర-గోనె గండ్ల: వెల్దుర్తి మండ లంలోని రత్నపల్లి గ్రామంలో నిరుపేద దళితులైన గురిగింజ అనుమక్క, రామాంజనేయులు, పెద్ద రాముడులను అదే గ్రామానికి చెందిన అధిపత్య వర్గాలు బోయిన ఆనందు, భూపాల్, నరేంద్ర, శేఖర్, రామలింగ, లోకేష్, సోమేష్ తదితరులు కులం పేరుతో దూషిస్తూ విచక్షణారహితంగా దాడి చేయడంతో గురిగింజ హనుమక్కకు తీవ్ర గాయాలై కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందిందని, ఘటన జరిగి 14 రోజులైనా ఇంతవరకు దాడి చేసిన వారిపై వెల్దుర్తి ఎస్సై కేసు నమోదు చేయలేదని వారు విమర్శించారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి రత్నపల్లి గ్రామంలో దళితులపై దాడి చేసిన వారిపై వెంటనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి, బాధితులకు న్యాయం చేయాలని గోనెగండ్ల మండల తహసిల్దార్ పార్వతికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల నాయకులు మునేప్ప, హనుమన్న, అహ్మద్, రాముడు, రంగన్న పాల్గొన్నారు.

అసంపూర్తిగా మినీ వంతెన నిర్మాణ పనులు

- ఇబ్బందుల్లో విద్యార్థులు
- లోపించిన పారిశుద్ధ్యం

విశాలాంధ్ర - రుద్రవరం : మండలంలోని డి.కొట్టాల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు బడికి వెళ్లాలంటే అవస్థలు ఇబ్బందులు పడుతున్న సంఘటన చోటుచేసుకుంది. నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు అదనపు గదులను, అంగన్‌వాడీ నూతన భవనాన్ని నిర్మించి, పాఠశాల చుట్టూ ప్రహరీ గోడను నిర్మించి పాఠశాలకు ప్రత్యేకంగా వెళ్లేందుకు నూతనంగా మినీ వంతెనను ఏర్పాటు చేయాలనేది ప్రభుత్వ లక్ష్యం. ఇందుకు విరుద్ధంగా అధికారుల నిర్లక్ష్యంతో పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం కేవలం బేస్ మెంట్‌కే పరిమితం కాక, పాఠశాలకు ప్రత్యే కంగా వెళ్లేందుకు మినీ వంతెన నిర్మాణానికి గాను కేవలం పైపులను వేసి మధ్యలోనే నిర్మాణ పనులను వదిలేశారు. పాఠశాల ఆవరణంలో మురికినీరు చేరి మురికి కుంటల మారడంతో విద్యార్థులు బడికి వెళ్లేందుకు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి నిలిచిపోయిన మినీ వంతెన నిర్మాణ పనులను పూర్తిచేసి, పాఠశాల ఆవరణంలో నిలిచిన మురికిని తొలగించి విద్యార్థులు పాఠశాలకు వెళ్లేందుకు ఇబ్బందులు లేకుండా చూడాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

భూబకాసురుల పెద్దలపై చర్యలు తీసుకోండి

- అక్రమ పట్టాలిచ్చిన నాటి తహశీల్దార్‌పై ధ్వజమెత్తిన నేతలు

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల: ప్రభుత్వ భూములను యదేచ్ఛగా ఆక్రమించుకొని అక్రమ పట్టాలు పొందిన భూ బకాసురులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని టీడీపీ నేత మండల వాల్మీకి సంఘం గౌరవ అధ్య క్షులు, మాజీ సర్పంచ్ సీతారామయ్య ప్రభు త్వాన్ని కోరారు. బుధవారం మండల కేంద్రం లోని లలిత సుందరేశ్వర దేవాలయం నందు జనసేన నాయకులు పెద్దయ్య తదితరులతో కలిసి ఆయన విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొందరు పెద్దలు బినామీ పేర్లతో వందల ఎకరాల ప్రభుత్వ భూము లను ఆక్రమించు కుని అక్రమ పట్టాలు పొందారన్నారు. కొలిమిగుండ్ల, ఇటిక్యాల, కనకా ద్రిపల్లి, పెట్నికోట, మీర్జాపురం, కలవటాల తదితర గ్రామాల పరిధిలోని కొండలు గుట్టలు చెట్లతో కూడిన ప్రభుత్వ భూములను వైసీపీకి చెందిన కొందరు నేతలు ఆక్రమించుకొని బినామీ పేర్లతో ఆన్లైన్ చేయించుకుని పట్టాలు పొందారు న్నారు. ఆరేళ్ల కిందట కొలిమిగుండ్ల తహశీల్దారుగా ఉండి పదవి విరమణ పొందిన నాటి అధికారి ఇష్టాను సారంగా వ్యవహరించి వైసీపీ నేతలకు భూములను కట్టబెట్టారని ఆరోపించారు. కొలిమిగుండ్ల, ఇటిక్యాల, పెట్నికోట తదితర గ్రామాల పరిధిలో విలువైన ప్రభుత్వ భూములను బినామీ పేర్లతో పెద్దలకు ఆన్లైన్ చేయించి పట్టాలిచ్చారన్నారు. ఉన్నత అధికారులు స్పందించి అక్రమ పట్టాలి ఇచ్చిన నాటి అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బినామీ పేర్లతో పెద్దల చేతుల్లో ఉన్న ప్రభుత్వ భూములను పేదలకు పంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. భూ అక్రమా లపై త్వరలోనే జిల్లా కలెక్టర్‌ని కలిసి వినతిపత్రం ఇస్తామని తెలిపారు. సమావేశంలో రామ్మోహన్ రెడ్డి, టీఆర్ మూర్తి, చంద్రశేఖర్, రమణ, రామయ్య, ప్రతాప్, రాజు, దాసరి శ్రీను పాల్గొన్నారు.

దేశ వ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-డోన్ : వామపక్ష విద్యార్థి సంఘాల జాతీయ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా విద్యాసంస్థల జయప్రదం చేయాలని డోన్ పట్టణంలోని కూడా విద్యార్థి, యువజన సంఘాల ఏఐ ఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో బందు నిర్వహించాలని కోరారు. బుధవారం వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్, జిల్లా అధ్యక్షులు సూర్య ప్రతాప్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు పవన్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి రంగస్వామి వారు మాట్లాడుతూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) జాతీయస్థాయి పరీక్షలను నిర్వహించడంలో విఫలమైందన్నారు. తీవ్రమైన అవకతవకలు, వ్యత్యాశాలతో, బాధ్యతారాహిత్యంతో పరీక్షలు నిర్వహించారన్నారు. నీట్ పరీక్షా లీకేజ్ తెరవెనుక కుంభకోణం, నీట్ పిజి పరీక్షను 12గం.ఎం మందు వాయిదా వేయడం, యూజీసీ నెట్ పరీక్ష రద్దు చేయడం వంటివి విద్యార్థుల్లో తీవ్ర ఆందోళన కలిగించిందన్నారు. నీట్ స్కామ్ సమగ్ర దర్యాప్తు నిర్వహిచంచి దోషులను కఠినంగా శిక్షించాలని దేశ వ్యాప్తంగా విద్యార్థి సంఘాలు, విద్యార్థులు ఆందోళన చేస్తున్నారు. ఈ బందుకు అందరూ సహకరించి విజయంతరం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యవర్గ సభ్యులు మనోజ్, శశిధర్ రెడ్డి, ఉరుకుంద తదితరులు పాల్గొన్నారు.

కుల ధృవీకరణ పత్రాల పరిశీలన 15 రోజుల్లో పూర్తి చేయాలి : జేసీ

విశాలాంధ్ర బ్యూరో-కర్నూలు: వీఆర్వోలు క్యాస్ట్ వెరిఫికేషన్ చేసిన వెంటనే ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని, తహశీల్దార్లు పరిశీలించి ఆమోదించాలని, రెవెన్యూ సర్వీసెస్ సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో సమీక్షించి ఆదేశించారు. బుధవారం ఉదయం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా జాయింట్ కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య అన్ని మండల తహశీల్దార్లు, వీఆర్వోలతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ విఆర్ఓలు ఏ విధంగా క్యాస్ట్ వెరిఫికేషన్ చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. వీరు చేస్తున్న వెరిఫికేషన్‌ను ఏ విధంగా పర్యవేక్షిస్తున్నారని తహశీల్దార్లను ప్రశ్నించి తెలుసుకున్నారు. జాయింట్ కలెక్టర్ క్యాస్ట్ వెరిఫికేషన్ కు సంబందించి సూచనలు ఇస్తూ మొదటగా మీ గ్రామ పరిధిలో కుల ధ్రువీకరణ పత్రాల కొరకు వచ్చిన అప్లికేషన్ లిస్టును తీసుకొని వారి అడ్రస్ ప్రకారము వారి ఇంటికి వెళ్లి వారి ఇంటిలో ఇంతకు మునుపు ఎవరైనా కుల ధ్రువీకరణ పత్రము పొంది ఉంటే దానిని సరిచూసుకొని, వారి అడ్రస్ ఆధార్ కార్డు ద్వారా ధ్రువీకరించుకొని, చుట్టుప్రక్కల నివాస ముంటున్న వారిని విచారించి, గ్రామ తలారి నీ విచారించి, వారికి సంబందించిన ట్రాన్స్ఫర్ సర్టిఫికెట్ లను పరిశీలించి, నవశకం ఆప్ లో ఉన్న సమాచారాన్ని క్రోడీకరించుకొవాలని, ఆ విధంగా అన్ని పరిశీలనలు చేసి ఆన్ లైన్ లో పొందు పరచాలని ఆదేశించినారు. ప్రతిరోజు ఒక విఆర్ఓ దాదాపు 40 కాస్ట్ వెరిఫికేషన్లు చేయాలని ఆ విధంగా చేసి 15 రోజుల లోపల అన్ని వెరిఫికేషన్ లు పూర్తి చేయాలని, ఈ కార్యక్రమాన్ని నిశితంగా తహశీల్దార్లు పర్యవేక్షించాలని ఆదేశించినారు. ఈ కార్యక్రమంలో విఆర్వోలు అలసత్వం చేస్తే కఠినంగా శిక్షించబడతారని జాయింట్ కలెక్టర్ హెచ్చరించారు. జిల్లాలో 229685 క్యాస్ట్ వెరిఫికేషన్ కొరకు అప్లికేషన్లు రాగా 70604 పూర్తి అయినవని ఇంకా 159081 వెరిఫికేషన్లు జరగవలసి ఉన్నదని కావున ఏ విధంగా ఆలస్యం జరగకుండా వెరిఫికేషన్ పూర్తి చేయాలని ఆదేశించినారు. మీసేవ రెవెన్యూ సర్వీసులో భాగంగా ఫ్యామిలీ సర్టిఫికెట్లు, జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, మ్యూటేషన్‌లు మొదలగునవి నిర్దేశిత గడువులోగా ప్రజలకు ఇచ్చే విధంగా చర్యలు తీసుకో వాలని ఆదేశించినారు. మొబైల్ డిస్ట్రిబ్యూటింగ్ యూనిట్ వాహనాల ద్వారా ప్రజలకు నిత్యావసర సరుకుల పంపిణీలో ఎటువంటి ఆలస్యము జరుగ రాదని, ఒకవేళ ఏదైనా కారణం చేత ఎండియు వాహనదారుడు రాకపోతే ఇతర వాహనదారులకు ఆ బాధ్యతలు వెంటనే అప్పజెప్పి నిత్యావసర సరుకు వితరణ వెంటనే జరిగే లాగా చర్యలు తీసుకోవాలని తహశీల్దార్లను ఆదేశించారు. ఈ వీడియో సమీక్ష సమావేశంలో కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ భార్గవ తేజ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చిరంజీవి, పత్తికొండ ఆర్డిఓ రామలక్ష్మి, డిస్టిక్ సప్లై ఆఫీసర్ కేవీఎస్ ఎం.ప్రసాద్, ఏడీ సర్వే, తహశీల్దార్లు పాల్గొన్నారు.